REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | శుక్రవారం 25-12-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 52

## రంగారెడ్డి ముఖ్యమంత్రిగా, సత్యనారాయణరాజు రివిన్యూమంత్రిగా

# శ్రీ సంజీవరెడ్డి రాజీ అమలు జరుగుతుందా?

## అభిప్రాయంవెల్లడించుటకేగాదు, చర్చించుటకూ సభ్యులజంకు!

ఈ వెలాఖరులోగా మన కొత్త ముఖ్య మంత్రి ఎవరయేదీ ఖచ్చితంగా తేలిపోతుంది. అప్పటివరకు రకరకాల వదంతులు ఇలా కొనసాగుతూనే వుంటాయి. ఈ వదంతులలో చాలావాటికి మూలంఏమిటో, వాటిని ప్రచారం చేసేవారికికూడా తెలియదు. కొన్నింటికి అసలు మూలంకూడా వుండదు.

కాని లాబీ వర్గాలలో ధోరణి [illegible] వుంటే ఇప్పటికే అందరికీ తెలిసి [illegible] డ్డి గారి మాత్రం అమలు జరుగుతుందని భావించవలసి వుంటుంది. కొండా వెంకటరంగారెడ్డి గారు ముఖ్యమంత్రిగాను, ఎగువ సభలో అల్లూరి సత్యనారాయణరాజుగారు సభా నాయకుడుగా వ్యవహరించాలని, క్రింది సభలో బ్రహ్మానందరెడ్డిగారు సభా నాయకుడుగా ఉండాలని, రెవెన్యూశాఖ అల్లూరివారికిచ్చి, భూసంస్కరణల బాధ్యత ఆయనకప్పగించాలని సంజీవరెడ్డిగారు రాజీమార్గాన్ని సూచించారు.

గత వారం రోజులనుంచి సంజీవరెడ్డిగారు స్వయంగాను, పరోక్షంగాను ఆయా జిల్లాలకు చెందిన ప్రముఖ శాసనసభ్యులను పిలిచి మాట్లాడుతున్నారని, దీని ఫలితంగా ప్రస్తుత వ్యవస్థలో మార్పుకు అనుకూలంగా వున్నవారు తమ ధోరణిని మార్చుకుంటున్నారని తెలుస్తున్నది.

అల్లూరి సత్యనారాయణరాజు గారే ముఖ్యమంత్రి కావాలనే అభిప్రాయాన్ని కొందరు తోటి సభ్యులతో వెలిబుచ్చిన ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడు పిడతల రంగారెడ్డి, కాంగ్రెసు శాసనసభ పార్టీ కార్యదర్శులలో ఒకరు విజయభాస్కరరెడ్డిగారలు, ఇటీవల ముఖ్యమంత్రితో "సంభాషించిన" తరువాత తమ వైఖరిని మార్చుకున్నారని చెబుతున్నారు. దీనితోడుగా ప్రతిజిల్లానుంచి కొందరు, వీలయినంత హెచ్చుమంది శాసనసభ్యులు, సంజీవరెడ్డిగారిని, తమ వారసుని నిర్ణయించే వారి హక్కును సమర్థిస్తూ ప్రకటనలు ఇవ్వ నారంభించారు. ఇప్పటికే తిమ్మారెడ్డిగారి అనుచర వర్గమని భావించబడుతున్న కడప జిల్లా సభ్యులు శ్రీ ఆదినారాయణరెడ్డి ప్రభృతులు ఒక ప్రకటన చేశారు. ఇవాళ మెదక్ జిల్లావారు ఎనిమిదిమంది దాదాపు అదే ధోరణిలో మరొక ప్రకటన చేశారు. వీరిలో మొన్నమొన్నటి వరకు పల్లూరు బసవరాజు

### హైదరాబాదు లేఖ

*** మా విలేకరి ***

వర్గానికి చెందిన వారూ, కొండా వెంకటరంగారెడ్డి అనుయాయులూ వుండడం తమాషాగా వుంది.

మరికొన్ని ప్రకటనలు, ఇలాంటివే, ఇతర జిల్లాలనుంచికూడా వెలువడ్తాయనడంలో సందేహంలేదు. అయినా రహస్య బాలటు ద్వారా, కర్నూలులో మాదిరే, సభ్యుల అభిప్రాయ సేకరణచేస్తే అల్లూరిగారికి బహు జనాభిప్రాయం అనుకూలంగా ఉండవచ్చునని చెప్పడానికికూడా ఆధారాలు లేక పోలేదు. నిజానికి శాసనసభ్యుల హాస్టల్సులో ఒక రకమైన భీతావహం వ్యాపించి ఉంది. సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం కాదు గదా అసలు ఈ విషయమై చర్చించడానికి కూడా జంకుతున్నారు. సి. ఐ. డీ.లు తమను వెంటాడుతున్నారని నమ్ముతున్న సభ్యులు ఉండడం ఆశ్చర్యకరం. సభ్యులు తమలో తాము కూడా మాట్లాడుకోవడంలేదు. మూడేళ్ళక్రితం సంజీవరెడ్డిగారు ఎన్నిక కావడానికి ముందు, ఎవరో కొందరు ఎటూ నిర్ణ

—కొరవ 12 వ పేజీలో

## నాయకత్వ ఎన్నిక - ఏ. సి. సుబ్బారెడ్డిగారి వైఖరి

"ఏకగ్రీవ ఎన్నిక సాంప్రదాయం" ఎగిరిపోయింది. నాయకత్వానికి—సంజీవరెడ్డి గారు సత్యనారాయణరాజుగారి అభ్యర్థిత్వాన్ని అంగీకరిస్తే తప్ప — పోటీ తప్పదనేది తేలిపోయింది. ఆప్తమిత్రులుగా, కరీగాలు రెండుగా హృదయాలు ఒకటిగావుండిన సంజీవరెడ్డి—సత్యనారాయణరాజుగారలు పూర్తిగా చీలిపోయారు. చీలిపోవడమేగాదు, ఒకరిపై ఒకరు దూషణలకు దిగారు. బహిరంగంగా పత్రికల కెక్కడమే తరువాయి. అదీ నేడో రేపో నంటున్నారు.

సంజీవరెడ్డిగారి అభ్యర్థి: పోటీలేకుంటే శ్రీ కె. వి. రంగారెడ్డి, పోటీవుంటే శ్రీ బ్రహ్మానందరెడ్డి. రెండవ అభ్యర్థి శ్రీ సత్యనారాయణరాజు బలాబలాలు విభిన్నంగా వినబడుతున్నవి. రాజుగారుకూడా బలహీనంగా లేరనేది వాతావరణాన్ని బట్టిచూస్తే కనబడుతున్నది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి ప్రసక్తికూడా వచ్చింది. వీరూ నాయకత్వానికి పోటీచేస్తారా? లేక యిరువురు అభ్యర్థులలో ఎవరో ఒకరిని బలపరుస్తారా? బలపరిస్తే ఎవరిని? యీ ప్రశ్నలు వుదయిస్తున్నవి.

సుబ్బారెడ్డిగారికి పోటిచేయాలనే వుద్దేశ్యం వున్నది. తన యీ వుద్దేశాన్ని సంజీవరెడ్డిగారికికూడా చెప్పారనీ అంటున్నారు. హైదరాబాదులో అన్ని వర్గాలను, అందరు ముఖ్యులను కలుసుకొన్నారని, తన వుద్దేశ్యాన్ని వారికి చెప్పి వారి అభిప్రాయాలను

—కొరవ 6 వ పేజీలో

### అన్నిరోడ్లూ తిరుపతికే!

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారి రెండవ కుమార్తెకు యీ రోజు తిరుచానూరులో వివాహం. ఈ పెండ్లికి హాజరవుతున్న అధికార, అనధికార ప్రముఖుల సంఖ్య చూస్తే వందలుగాదు - వేలుగా వున్నది. గవర్నరు మొదలు, అందరు మంత్రులు - ఛీఫ్‌జస్టిస్ మొదలు అందరు వున్నతాధికారులు, శాసన సభ్యులు, కాంగ్రెసునాయకులు, ఒకరేమిటి తలగలిగిన ప్రతి ఒక్కడు తిరుపతికి చేరారు. రైళ్లలో చోటుచాలక, కార్లలో పరుగులు తీశారు. ఆంధ్రరాష్ట్రంలోని అన్ని రోడ్లూ తిరుపతికి దారితీసినవి. శ్రీ సంజీవరెడ్డిగారి నేటి ప్రాభవానికి వివాహానికి వేలసంఖ్యలో హాజరౌతున్న ప్రముఖ అతిథులే నిదర్శనం!

ఫోను : 280. గ్రామ్స్ : నిర్మల.

నిర్మల

| | | |
|---|---|---|
| స్పెషల్ వక్కపొడి | 1 వీశ | రూ. 12—00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | 1 పౌ. | 3—25 |
| స్పెషల్ కాఫీపొడి | 1 పౌ. | 3—50 |
| హోటల్ స్పెషల్ | 1 పౌ. | 3—25 |

అన్నిరకముల కాఫీగింజలు - అధునాతనమైన ఫాన్సీసామానులు సరసమైన ధరలకు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# పల్లెలు ★ ★ ★

## కనుపూరు కాల్వ-

**80 వేల ఎకరాలకు పారుదల సౌకర్యం- కండ్లేటి క్రింది గ్రామాలకుగూడా ప్రయోజనం**

—o—

## దర్శి క్షామం : మంత్రికి నివేదిక

### కండ్లేటి రైతులసభ

20 తేదీ, కండ్లేటి రైతులసభ, మనుబోలులో శ్రీ మందపాటి పట్టాభిరామరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

కనుపూరు కాల్వ సాధించిన ధీరోదాత్తుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డికి, సహాయపడిన యితర పెద్దలకు ధన్యవాదములర్పిస్తూ; పెన్నా నుండి కండ్లేటిలోనికి వదలవలసిన నీటి ప్రమాణమును నిర్ణయిస్తూ తదనుగుణంగా కనుపూరు కాల్వను నిర్ణయించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ; యీ నెల 24 తేదీ గూడూరుకు వస్తున్న ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారిని కలుసుకొని ఈ విషయంలో నివేదిక సమర్పించుటకు నిర్ణయిస్తూ తీర్మానించబడింది.

శ్రీ మందపాటి పట్టాభిరామరెడ్డి గారు అధ్యక్షులుగా; శ్రీయుతులు చల్లా రామసుబ్బారెడ్డి (చెర్లోపల్లి), బద్వేలి కృష్ణారెడ్డి, చిట్టమూరు దశరథరామరెడ్డి (మనుబోలు), మన్నెమాల రాధాకృష్ణారెడ్డి, చిట్టమూరు రాధాకృష్ణారెడ్డి (పిడూరు), కలిచేటి రామిరెడ్డి (పిడూరు పాళెం), చదలవాడ బలరామయ్య, పొన్నలూరు రమణారెడ్డి (లక్ష్మీనరసాపురం), చిట్టమూరు రాధాకృష్ణారెడ్డి (వెంకనపాళెం), కాటికర్తి వెంకురెడ్డి, ఆలంశెట్టి రామయ్య (బద్వేలు). వాకాటి సుబ్బరామరెడ్డి, పన్నారెడ్డి కోదండరామరెడ్డి (కట్టువపల్లి), ఎల్లంటి గోపాలకృష్ణారెడ్డి, మన్నెమాల దశరథరామరెడ్డి (కొలనుకుదురు) సభ్యులుగా కార్యాచరణ సంఘం ఏర్పరచబడింది. —వాకాటి సుబ్బరామరెడ్డి.

* * *

ఈ విషయమై శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారిని ప్రశ్నించగా, కనుపూరు కాల్వ నీళ్లు కండ్లేటిలో నదిస్తరుతవని, దానివల్ల ప్రస్తుతం కండ్లేటిక్రింద సాగవుతున్న గ్రామాలన్నిటికిగూడా పూర్తి ప్రయోజనముంటుందని, కాబట్టి ఆ గ్రామాలవారు ఆందోళన పడవలసిన అవసరం లేదని చెప్పారు.

కనుపూరు కాల్వవల్ల దాదాపు 85 వేల ఎకరాలకు పారుదల సౌకర్యం లభించగలదని, 20 వేల ఎకరాలకేది పరికాదని, 1200 కిం

—కొరవ 9 వ పేజీలో



గత 25 తేది జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి వాకాడులో సన్మానం జరిగింది. చిత్రంలో ఎడమనుండి: శ్రీ చంద్రశేఖరరెడ్డి, శ్రీ యస్. బాలకృష్ణారెడ్డి, ఆనాటి సభాధ్యక్షుడు శ్రీ పెనుబోలు వెంకట్రామరెడ్డి.

### ఆంధ్ర శాసనసభ

## క్రొత్త పంచాయతీల బిల్లు

—o—

**ప్రతి రివిన్యూ గ్రామానికి పంచాయతీ - సభ్యుల కాల పరిమితి మూడేండ్లనుండి ఐదేండ్లవరకు పొడిగింపు - అధ్యక్ష ఉపాధ్యక్షులమీద అవిశ్వాస తీర్మానం తెచ్చుటకు అవకాశం - ఇవీ క్రొత్తబిల్లు ముఖ్యాంశాలు.**

గడచిన మూడువారాలుగా ఆంధ్రశాసనసభ, పదిరోజులుగా ఆంధ్ర శాసనపరిషత్ సమావేశాలు రాజధాని హైదరాబాదులో జరుగుచున్నవి. శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలు అట్టే ప్రజల దృష్టి నాకర్షించలేదు. కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనందున శ్రీ నీలం సంజీవరెడ్డి స్థానే క్రొత్తగా ఎన్నిక కావలసిన శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడెవరా? అనే విషయంమీదనే శాసనసభ్యుల దృష్టి కేంద్రీకరింపబడిన కారణంగా శాసనసభా కార్యక్రమం ఏమంత ఉత్సాహజనకంగాలేదు.

అయినప్పటికీ, శాసనసభా సమావేశాలు యీసారి కాంగ్రెసు పక్షానికి ఒకవిధంగా లాభకరంగానే పరిణమించాయి. విజయనగరం రాజా తాలూకు సోషలిస్టు డెమోక్రటిక్ పార్టీ సభ్యులు పదమువుగురు, మాజీ కాంగ్రెసు వాదులు ఐదుమంది- మొత్తం పందొమ్మిదిమంది శాసనసభా కాంగ్రెసు పక్షంలో చేరారు.

### రాష్ట్రాలకు విశేషాధికారాలు

మద్రాసు రిగ్గింపుకు సంబంధించి ఇనాము చట్ట సవరణబిల్లు, ఇండ్ల అద్దెల కంట్రోలు బిల్లు, ఆంధ్రప్రదేశ్ రివెన్యూ రికార్డులను స్పష్టీకరణంచేసే బిల్లు, అవినీతి పరోద్యోగులపై చర్య గైకొనేందుకు ట్రిబ్యునల్ ఏర్పాటుచేసే బిల్లు, చారిత్రక పురావస్తు శిథిలాల బిల్లు యిలాంటివే మరికొన్ని అప్రధానమైన బిల్లులు, ఉభయ శాసనసభల ఆమోదం పొందినవి. అతి ముఖ్యమైన పంచాయతీల బిల్లు కొంత చర్చ తరువాత, ఉభయ సభల జాయింటు సెలక్టు కమిటీ పరిశీలనకు పంపబడింది. ఈ బిల్లు మీదనే కొంతచర్చ సాగింది; శాసనసభ్యులు ఆసక్తి చూపారు.

ఖాళీలోనే, రక్షణ, విదేశవ్యవహారాలు, రవాణా, ప్లానింగు, ఆర్థిక వ్యవహారాలు కేంద్రానికి ఉండుకొని, రాష్ట్రాలకు తక్కిన అన్నిటిలో యిత్ అధికారాలివ్వ, ప్రజాస్వామ్య

—కొరవ 10-వ పేజీలో

## పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### సూచించు అలజడి సమరభీతి

1959 డిసెంబరు 26 తేదీ మొదలు 1960 జనవరి 28 తేదీలోగా వృశ్చికరాశిని చంద్ర, కుజ, బుధ, గురు, శుక్రులు; ధనుర్రాశిని, చంద్ర, కుజ, గురు, శుక్ర, శనులు ఉభయ రాశులయందు పంచగ్రహ కూటములు, ఇట్లు దేశమున అరాచక, విప్లవ యుద్ధభయ సూచనలు పై వుదహరించిన గ్రహకూటములకు చెప్పవలసి యున్నది.

### మకరసంక్రమణ ఉత్తరాయణ పుణ్యకాల నిర్ణయము

అస్మిన్ వత్సరే, సూర్యాస్తమయానంతరం ద్వ్యఘటికా చతుర్వింశతి విఘటికా, ప్రదోషానంతరే, మకరప్రవేశ శ్చాత్ర రేమ్యః, ద్వితీయా భృగువాసరే, ఉత్తరాయణ ప్రయుక్త స్నానదానాదికం కార్యమితి సిద్ధాంతః - అను ప్రకారము, జనవరి 14 తేది సూర్యుడు అస్తమించిన తర్వాత రవి మకర ప్రవేశమగును గాన రాత్రికాలం స్నాన, దాన తర్పణాలకు అర్హతలేదు. 15 తేది సూర్యోదయం మొదలు ఉ. 10-46 గంటల లోగా ఉత్తరాయణ పుణ్యకాలమున స్నాన దాన తర్పణాదులు ఆచరించవలెను. 1960 జనవరి 14 భోగి, 15 సంక్రాంతి, 16 కనుమ.

### డిసెంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 26. శని | ఏకాదశి | ఉ. 10-35 గం.వ | |
| 27. ఆది | ద్వాదశి | ఉ. 8-19 గం.వ | |
| | త్రయోదశి | తె. 5-53 గం.వ | |
| 28. సోమ | చతుర్దశి | రా. 3-22 గం.వ | |
| 29. మంగళ | ● అమావాస్య | రా. 12-50 గం.వ | |
| 30. బుధ | పుష్యశుద్ధ పాడ్యమి | రా. 1-27 గం.వ | |
| 31. గురు | విదియ | రా. 8-21 గం.వ | |

### 1960 జనవరి తిథులు

| | | | |
|---|---|---|---|
| 1. శుక్ర | తదియ | రా. 6-33 గం.వ | |

—

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారు చేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
బ్రాంచి:- ట్రంకురోడ్డు నెల్లూరు; ఏజన్సీ:- పోస్టాఫీసురోడ్డు గూడూరు.

